DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 01-04-2026

## గిరిజనుల వైద్యంపై ఐటీడీఏ నిర్లక్ష్యం..?!!



- నిలిచిపోయిన అత్యవసర 108 బైక్ సేవలు
- మూలన పడ్డ అంబులెన్స్ బైకులు
- విషజ్వరాలతో విలవిలలాడుతున్న గిరిజనులు
- వైద్యం అందక ప్రమాదంలో ప్రాణాలు
- ఏడాది కాలంగా నిలిచిన సేవలు
- నిధులున్నా... సేవలు సున్న
- 13 మండలాలపై తీవ్ర ప్రభావం

మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన 108 బైక్ అంబులెన్సు ప్రస్తుతం పనికిరాక తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

8



# కోడిని కోయనంటున్నారు

- నేటి నుంచి తెలంగాణలో చికెన్ షాప్ లు బంద్
- పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచే వరకు నిరవధిక బంద్
- గతం కన్నా రూ.20 లు తక్కువ ఇస్తున్నారని ఆవేదన
- చికెన్ షాప్స్ ఓనర్ అసోసియేషన్ కీలక ప్రకటన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుండి చికెన్ షాపులు మూతపడనున్నాయి. చికెన్ షాప్స్ ఓనర్ అసోసియేషన్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. పౌల్ట్రీ కంపెనీలు సరైన మార్జిన్ ఇవ్వకపోవడంతో నిరసనగా ఈ నిరవధిక బంద్ కు పిలుపునిచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఇటీవల కాలంలో చికెన్ వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ప్రతి కిలోపై సుమారు రూ.20 వరకు తక్కువ మార్జిన్ ఇస్తున్నారని, దీనివల్ల వ్యాపారం కొనసాగించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.

డిడి9 వార్త హైదరాబాద్

2

## గ్యాస్ భారం...
# చికెన్ బంద్ ప్రభావం

2

మూలిగే నక్క మీద తాటి కాయ పడిన చందంగా ఫుడ్ ఇండస్ట్రీ పరిస్థితి మారింది. ఒకవైపు పెరుగుతున్న వంట గ్యాస్ ధరలు, మరోవైపు చికెన్ షాపుల నిరవధిక బంద్ ఈ రెండు పరిణామాలు కలిసి తెలంగాణ రాష్ట్రంలో రెస్టారెంట్ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నాయి.

డిడి9 వార్త,హైదరాబాద్:

- రెస్టారెంట్లకు డబుల్ షాక్
- మూతమూసే యోచనలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు
- చిన్న రెస్టారెంట్లకు భారీ దెబ్బ
- డబుల్ ఎఫెక్ట్‌తో కుదేలవుతున్న ఫుడ్ ఇండస్ట్రీ
- గ్యాస్ కొరతతో ముందే ఇబ్బందులు
- చికెన్ సమ్మెతో పరిస్థితి మరింత దారుణం



## మంచిరేవుల నాగిరెడ్డి కుంటకు
# రక్షణ కవచం



- 8.24 ఎకరాల కుంట సేఫ్
- ఎకరం పైచిలుకు కబ్జాచేసిన మాజీ ప్రజా ప్రతినిధి
- అక్రమ నిర్మాణాలను తొలగించి కుంట చుట్టు ఫెన్సింగ్ వేసి బోర్డును పాతిన హైడ్రా

5

## ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

6



- రూ.29 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం
- చౌదరిగుడా గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



# కోడిని కోయనంటున్నారు

- **నేటి నుంచి తెలంగాణలో చికెన్ షాప్ లు బంద్**
- **పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచే వరకు నిరవధిక బంద్**
- **గతం కన్నా రూ.20 లు తక్కువ ఇస్తున్నారని ఆవేదన**
- **చికెన్ షాప్స్ ఓనర్ అసోసియేషన్ కీలక ప్రకటన**

**డిడి9 వార్త హైదరాబాద్**

పెరుగుతున్న ఖర్చులు, తగ్గుతున్న లాభాలతో చిన్న, మధ్య తరహా వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. పౌల్ట్రీ కంపెనీలు వెంటనే స్పందించి మార్జిన్ పెంచాలని, లేకపోతే బంద్ కొనసాగుతుందని అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో మార్కెట్లో చికెన్ సరఫరా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, మరియు సాధారణ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడనుంది. ప్రస్తుతం ఈ అంశంపై ప్రభుత్వం స్పందిస్తుందా లేదా అన్నది చూడాలి. సమస్య త్వరగా పరిష్కారం కానట్లయితే చికెన్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# గ్యాస్ భారం...

# చికెన్ బంద్ ప్రభావం

మూలిగే నక్క మీద తాటి కాయ పడిన చందంగా ఫుడ్ ఇండస్ట్రీ పరిస్థితి మారింది. ఒకవైపు పెరుగుతున్న వంట గ్యాస్ ధరలు, మరోవైపు చికెన్ షాపుల నిరవధిక బంద్ ఈ రెండు పరిణామాలు కలిసి తెలంగాణ రాష్ట్రంలో రెస్టారెంట్ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నాయి.

- **రెస్టారెంట్లకు డబుల్ షాక్**
- **మూతమూసే యోచనలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు**
- **చిన్న రెస్టారెంట్లకు భారీ దెబ్బ**
- **డబుల్ ఎఫెక్ట్‌తో కుదేలవుతున్న ఫుడ్ ఇండస్ట్రీ**
- **గ్యాస్ కొరతతో ముందే ఇబ్బందులు**
- **చికెన్ సమ్మెతో పరిస్థితి మరింత దారుణం**
- **ముడిసరుకు లేక మెనూ పరిమితం**
- **చికెన్ ఐటమ్స్ లేక కస్టమర్లు తగ్గింపు**
- **ఆదాయం పడిపోతున్న హోటళ్లు**
- **ఖర్చులు పెరిగి వ్యాపారులు సతమతం**
- **కొనసాగితే మూతపడే ప్రమాదం**
- **ప్రభుత్వ జోక్యం కోరుతున్న వ్యాపారులు**

**డిడి9 వార్త,హైదరాబాద్:**

ఇప్పటికే గ్యాస్ కొరత, పెరిగిన సిలిండర్ ధరలతో చాలా వరకు హోటళ్లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో తాజాగా చికెన్ షాప్స్ యజమానులు చేపట్టిన నిరవధిక సమ్మె పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. చికెన్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో అనేక రెస్టారెంట్లలో ప్రధాన వంటకాలు పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడింది ప్రత్యేకంగా చికెన్ ఆధారిత ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చిన్న రెస్టారెంట్లు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది.బిర్యానీలు, ఫ్రైస్, గ్రిల్స్ వంటి ప్రధాన ఐటమ్స్ లేకపోవడంతో మెనూ పరిమితం కావడం, కస్టమర్ల రాక తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీని ప్రభావంతో ఆదాయం గణనీయంగా పడిపోతోంది. ఇక గ్యాస్ ధరల పెరుగుదల మరో పెద్ద భారం. ఇప్పటికే పెరిగిన నిర్వహణ ఖర్చులతో సతమతమవుతున్న హోటల్ యజమానులు ఇప్పుడు ముడిసరుకు కొరతతో డబుల్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారం కొనసాగించడం కష్టంగా మారడంతో కొంతమంది తాత్కాలికంగా షాపులు మూసివేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే చిన్న స్థాయి రెస్టారెంట్లు పూర్తిగా మూతపడే ప్రమాదం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గ్యాస్ ధరల నియంత్రణతో పాటు పౌల్ట్రీ కంపెనీలు, చికెన్ వ్యాపారుల మధ్య సమస్యను పరిష్కరించకపోతే ఆహార రంగంపై దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా, గ్యాస్ ధరల భారం మరియు చికెన్ కొరత కలిసివచ్చి ఫుడ్ ఇండస్ట్రీని కుదేలు చేస్తున్నాయి. పరిస్థితి ఇలానే కొనసాగితే వినియోగదారులకే కాదు, వేలాది మంది జీవనోపాధి కూడా ప్రమాదంలో పడే సూచనలు కనిపిస్తున్నాయి.








# వెంకటేశ్వరపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

**పాలకుర్తి మార్చి 31(డిడి 9 వార్త)**

రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ గారితో కలిసి ఈరోజు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ భవనం ద్వారా గ్రామ పాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పంచాయతీ భవనం ఒక కేంద్రంగా మారి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందేలా చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక సంస్థలు బలోపేతం కావడం ఎంతో అవసరమని ఇందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు అలాగే గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తాగునీరు



రహదారులు విద్యుత్ పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు





# రైతు వేదికలో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ – ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి 31(డిడి 9 వార్త)**

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతుల కష్టం తగ్గించేందుకు మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ఆధునిక యంత్ర పరికరాల వినియోగం ఎంతో అవసరమని తెలిపార వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతులకు అవసరమైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు అలాగే రైతులు కొత్త సాంకేతిక పద్ధతులను అవలంబించి దిగుబడులను పెంచుకోవాలని సూచించారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు రైతు సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు రైతులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుతూ తమకు అందించిన యంత్ర పరికరాలు వ్యవసాయ పనుల్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు

# పినపాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి..

- **మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**

**మణుగూరు.మార్చి 31 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక ముందడుగు వేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం, గుండాల, అల్లపల్లి, బూర్గంపాడు మండలాల్లోని మారుమూల ఏజెన్సీ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణం, హై లెవల్ బ్రిడ్జిల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.సుమారు 173 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించి నిధులు మంజూరు



చేయాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్ల ఖాళీలను తక్షణమే భర్తీ చేయడంతో పాటు వారి వేతనాలను పెంచి, సమస్యలను పరిష్కరించాలని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పాయం సమర్పించిన వినతి పత్రంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.రోడ్లు, బ్రిడ్జిలు,అంగన్‌వాడీ భవనాలు మరియు టీచర్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.







# ఫెర్టిలైజర్ డీలర్లతో అధికారుల సమావేశం

- **రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి**
- **కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**
- **స్పష్టం చేసిన వ్యవసాయ శాఖ అధికారి నవీన్, ఉద్యానవన శాఖ అధికారి కె. లావణ్య..**

**మార్చి 31 డిడి 9 వార్త వెంకటాపురం.**

రాబోయే ఖరీఫ్ సీజన్లో ఎరువుల దుకాణాల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి నవీన్ అన్నారు.మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రాపురం రైతు వేదిక వద్ద ఎరువుల దుకాణాల డీలర్స్ తో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల తహశీల్దార్ వేణుగోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఎరువుల నిల్వలు,విక్రయాల వివరాలను రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని డీలర్లకు సూచించారు.ఎరువుల విక్రయ కేంద్రాలలో వచ్చే వారం నుండి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతాయని,ఈ తనిఖీలకు డీలర్లు అందరూ సహకరించాలని కోరారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ..ఎరువుల డీలర్లు తప్పనిసరిగా ఎరువుల నిల్వల యొక్క వివరాలు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.డీలర్లు మండల రైతులకు సకాలంలో ఎరువులను అందించేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎరువుల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.



# నెల్లుట్లకు వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని సర్పంచ్ వినతి

**జనగామ మార్చి 31(డిడి 9వార్త ) బ్యూరో**

నెల్లుట్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు అవసరంపై చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యాలయం హనుమకొండలో జరిగిన సమావేశంలో గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని అధికారులను కోరారు.

గ్రామంలో పెరుగుతున్న తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని శుద్ధి చేసిన నీటి సరఫరా అత్యవసరమని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్, PACS డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, యేనగందుల భాస్కర్, కత్తుల సుధాకర్ పాల్గొన్నారు.



## పారిశుద్ధ పనులను పర్యవేక్షించి, పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు..

**మణుగూరు.మార్చి 31 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల అశోక్ నగర్, సాయి నగర్ ప్రాంతాలలో మంగళవారం నాడు సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ & ఉప సర్పంచ్ లు తమ సిబ్బంది తో కలిసి విస్తృతంగా పర్యటించి చెత్త సేకరణ మరియు పారిశుద్ధ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం స్థానిక ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రతతో పాటు వీధులను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, తడిచెత్త, పొడిచెత్త ను వేరు,వేరుగా తమ చెత్త వాహనం వచ్చినప్పుడు వారికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధోమథనం

- **విస్తృత ఉపన్యాసాలు, కెరీర్ గైడెన్స్ సదస్సు**

**భద్రాచలం, మార్చి 31 డిడి 9 వార్త**

స్థానిక ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థుల కోసం ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల బాటనీ విభాగం ఆధ్వర్యంలో నేలకొండపల్లి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్. శ్యాం ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి 'విస్తృత ఉపన్యాసం' (Guest Lecture) చేశారు. వృక్షశాస్త్రం లోని మెళకువలను, తాజా పరిణామాలను ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కొత్తగూడెం శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం. పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డిగ్రీ పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధానంపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జాన్ మిల్టన్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి మేధోమథన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాటనీ విభాగాధిపతి డాక్టర్ నాగ సమీర, అధ్యాపకురాలు ఊర్వశి, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ రాగసుమ, ఇతర అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమ పట్టా ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలి... CPM

**మార్చ్ 31 డిడి9 వార్త వెంకటాపురం.**



వెంకటాపురం మండల పరిధి లోని ఇప్పగూడెం అక్రమ ఇసుక ర్యాంపును వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది మంగళవారం నాడు స్థానిక తాసిల్దార్ కి ఫిర్యాదులు అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజులలో మండల పరిధిలోని ఇప్పగూడెం( జెడ్ ) సర్వే నెంబర్లు 25,26,27 విస్తీర్ణం 34.35 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు లంచాలకు కక్కుర్తి పడి ఖమ్మం పట్టణవాసి దాచేపల్లి సూర్యకుమారి, పాత్రాపురం నివాసి దూడ సుదర్శన్ రెడ్డి పేర్లతో అక్రమ పట్టాలు సృష్టించి ఇసుక ర్యాంపుకు అధికారులు తప్పుదోవ పట్టించి ర్యాంపు అనుమతులు గత ఏడాది పొందినప్పటికీ ఇట్టి విషయంపై సిపిఎం పార్టీ పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి, లంక భూములలో గిరిజనేతరులైన వీరికి ఎలా పట్టాలు పొందారని, ఇసుక ర్యాంపును రాంపును నిలుపుదల చేయాలని పోరాటాలు ఉద్యమాలు నిర్వహించగా జిల్లా ఉన్నతాధికారులు ఇట్టి విషయంపై సమగ్రత విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి, ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారని పేర్కొన్నారు

1975 నుండి అంకన్న గూడెం" లంక భూములలో సుమారు 400 ఎకరాలలో 130 మంది గిరిజన కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగిస్తున్నాయని అట్టి భూములలో గిరిజనేతులైన దూడ సుదర్శన్ రెడ్డికి, బాచేపల్లి సూర్య కుమారి పట్టాదారి పాస్ బుక్కులు తయారుచేసిన రెవెన్యూ అధికారిపై సమగ్రతమైన శాఖపరమైన చర్యలు తీసుకుంటే అనేక విషయాలు వెలుగు చూస్తాయని అన్నారు గిరిజనులు సాగు చేస్తున్న భూములను కొల్లగొట్టేందుకు మండలంలో ఒక దళారి ముఠా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పై పేర్కొన్న ఇరువురి పట్టా పాస్ బుక్కులు బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు . ఇసుక ర్యాంపులు అక్రమ పద్ధతిలో లక్షల రూపాయలు పోగేసుకోవాలని ఇసుక దళారులు అమాయక ఆదివాసుల భూములను అక్రమ పద్ధతిలో లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన లంక భూములలో అక్రమ పట్టాలను పొందిన సుదర్శన్ రెడ్డి సూర్య కుమారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాధికాలని డిమాండ్ చేశారు ఇసుక ర్యాంపును వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, గొంది రమణయ్య రైతులు కాంతారావు, వసంతు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్ లైన్ కొరకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన సర్పంచ్...

**మార్చ్ 31 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వి. ఆర్. కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని ఐదవ వార్డు పరిధిలో బద్ది శ్రీను ఇంటి దగ్గర నుండి టేకుల దామోదర్ ఇంటి వరకు మరియు ఎడ్ల శివకుమార్ ఇంటి దగ్గర నుండి అంగాల రమేష్ ఇంటి వరకు పైప్ లైన్ నిర్మాణం చేపట్టి మంచినీటి నల్లాలు ఏర్పాటు చేయుట కొరకు ఈరోజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన సర్పంచ్ శ్రీమతి డి రమ్య. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వి .ఆర్. కె పురం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్నికల సందర్భంలొ హామీ ఇచ్చిన సందర్భంగా

వి ఆర్ కే పురం గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి నల్లాలు లేని వీధి ఉండకూడదనే దృఢ సంకల్పంతో యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీటి సౌకర్యం లేని ప్రతి వీధిలో నల్లాలు ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో



తెలంగాణ విబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, ఉప సర్పంచ్ పూనేం రాజేశ్వరి, వార్డు సభ్యులు సభకు రమాదేవి , గార మంగ వేణి, సభక జ్యోతి, గ్రామస్తులు అట్టం సాయిబాబు, గారాపు వెంకటేశ్వర్లు, ఎరాల మల్లయ్య, బద్ది శ్రీను, గార బాబు, రవి, నాగయ్య, పాల్గొన్నారు.

## పోతుగంటి క్రాంతి పార్థివదేహానికి నివాళులర్పించిన తాటి

- **పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే తాటి**
- **నా నీడలా ఉండే వ్యక్తి ఇక లేడు.. కన్నీరుమున్నీరైన మాజీ ఎమ్మెల్యే**
- **అక్షరం ఆగింది.. పోరాటం నిలిచింది**

**అశ్వరావుపేట:మార్చి 31(డిడి9 వార్త)**

ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి గారు గత రాత్రి గుండెపోటుతో మరణించుగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు అనంతరం వారి అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా పాడే మోశారు. డప్పు కళాకారులతో డప్పు వాయించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే పీడిత ప్రజల కోసం అడవి బాట పట్టిన క్రాంతి, అలుపెరుగని పోరాటం చేసి బయటకు వచ్చినా.. అక్షరాన్ని ఆయుధంగా మలిచాడు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ములకలపల్లి ప్రజల గొంతుకై నిలిచిన ఆయన సేవలు వెలకట్టలేనివి. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**అత్యంత సన్నిహితుడు.. విడదీయలేని బంధం**

తాటి వెంకటేశ్వర్లుకు, క్రాంతికి మధ్య ఉన్నది కేవలం రాజకీయ లేదా వృత్తిపరమైన సంబంధం కాదు.. అది ఒక పేగు బంధం లాంటిది. తాటి వెంకటేశ్వర్లు నిర్వహించే ఏ చిన్న కార్యక్రమమైనా, ఏ ప్రజా పోరాటమైనా క్రాంతి అక్కడ ఉండాల్సిందే.

"క్రాంతి నా కుడి భుజం లాంటి వాడు. నేను ఎక్కడికి వెళ్లినా నా నీడలా నా వెంటే ఉండేవాడు. ఇంతటి సన్నిహితుడు, తమ్ముడి లాంటి వ్యక్తిని ఇలా హఠాత్తుగా కోల్పోతానని కలలో కూడా అనుకోలేదు. ఈ లోటును ఏదీ పూడ్చలేదు" అని తాటి వెంకటేశ్వర్లు అత్యంత ఆవేదన చెందారు., ఆదివాసీ జీవన విధానాన్ని అనునిత్యం వెలికితేస్తూ, ఆదివాసీల అభివృద్ధి కోసం అనునిత్యం తపించిన వ్యక్తి, మన మధ్యన లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు..





# మహాలక్ష్మి పథకం ఒక విప్లవం

- రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షణీయం
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మార్చి 31 డి డి 9 వార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం మరో కీలక మైలురాయిని చేరుకుంది.డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన ఈ పథకం,మార్చి 30,2026 నాటికి రూ.10,000 కోట్ల విలువైన ఉచిత ప్రయాణాలను నమోదు చేసి విజయవంతంగా కొనసాగుతోంది.ఈ సందర్భంగా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు.అనంతరం ఆర్టీసీ అధికారులు,మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.ప్రారంభం నుంచి కోట్లాది మహిళలు సురక్షితంగా ఉచితంగా ప్రయాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

# మంచిరేవుల నాగిరెడ్డి కుంటకు రక్షణ కవచం

- 8.24 ఎకరాల కుంట సేఫ్
- ఎకరం పైచిలుకు కబ్జాచేసిన మాజీ ప్రజా ప్రతినిధి
- అక్రమ నిర్మాణాలను తొలగించి కుంట చుట్టు ఫెన్సింగ్ వేసి బోర్డును పాతిన హైడ్రా

**రాజేంద్రనగర్,మార్చి 31 డిడి9 వార్త**

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలోని 8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటను కబ్జాదారుల నుంచి హైడ్రా అధికారులు కాపాడారు. చెరువును పూర్తిగా మాయం చేసి ప్లాట్లుగా మార్చే యత్నాలను అడ్డుకున్నారు. గ్రామ,రెవెన్యూ రికార్డుల్లో చెరువుగా నమోదైన ఈ భూమిని హెచ్ఎండీఏ కూడా ధృవీకరించింది.అయితే కొన్ని భారీ నిర్మాణ సంస్థలు చెరువు చుట్టూ ఆక్రమణలకు పాల్పడి,20 అడుగుల టిన్ షీట్లతో ప్రహరీలు నిర్మించి సుమారు 4 ఎకరాలను ఆక్రమించాయి.మరో సంస్థ 3 ఎకరాలు కబ్జా చేయగా, స్థానిక మాజీ ప్రజాప్రతినిధి ఎకరం పైగా భూమిని ఆక్రమించి విక్రయించినట్లు ఆయన బాగోతం బయటపడింది.స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించారు.ప్రీకాస్ట్ గోడలు, తాత్కాలిక గదులను కూల్చివేసి




చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి హైడ్రా బోర్డులు పెట్టారు. సమయానికి చర్యలు తీసుకోవడంతో నాగిరెడ్డి కుంటను కాపాడగలిగామని స్థానికులు తెలిపారు. ఆలస్యం అయితే శాశ్వత నిర్మాణాలు ఏర్పడి చెరువు పూర్తిగా నశించే ప్రమాదం ఉండేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, బఫర్ జోన్లలో కబ్జాలు చేసే వారిపై హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు. హైడ్రా చర్యలతో కబ్జా దారుల గుండెల్లో రైలు పరుగెడుతున్నాయి. సామాన్య ప్రజలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా చట్టాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ భూములు కుంటలు చెరువులు,కబ్జాకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకుందని పేర్కొంటున్నారు.

## జిల్లాలో విసిబుల్ పోలీసింగ్ ప్రతి రోజు వాహన

# తనిఖీలు అలసత్వం వహిస్తే చర్యలు ఎస్పీ సంకీర్త్

**భూపాలపల్లి మార్చి 31 ( డిడి 9 వార్త )**

జిల్లాలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ, ప్రతి రోజు వాహన తనిఖీలు నిర్వహించాలని, విధుల్లో ఏమాత్రం అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్పీ సంకీర్త్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నాడు ఆయన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ



ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధల మధ్య దుర్గమ్మ పండుగ

- ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు

**జనగామ మార్చి 31(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం వీరారెడ్డి తండాలో నిర్వహించిన దుర్గమ్మ పండుగ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కూడా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, నడికంటి మహేందర్ రెడ్డి, పేర్నీ రవి కురుమ, తూముకుంట్ల సురేందర్ రెడ్డి, తూముకుంట మల్లారెడ్డి, ఉపసర్పంచ్ భూక్య జవహర్లాల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థుల టాయిలెట్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్.కె. సైదులు

**భద్రాచలం, మార్చి 31 డిడి 9 వార్త**

భవిత కేంద్రాలు మరియు దివ్యాంగ పిల్లల కోసం చేపట్టిన టాయిలెట్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా విద్యా శాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్.కె. సైదులు ఆదేశించారు. మంగళవారం ఆయన భద్రాచలం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల టాయిలెట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అదే ఆవరణలోని భవిత కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ఇటీవల పూర్తి చేసిన మరమ్మత్తు పనుల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (CWSN) ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టాయిలెట్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అవసరాల దృష్ట్యా పనుల్లో జాప్యం వహించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, ఎ. నాగరాజు శేఖర్, మండల విద్యాధికారి రమ, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# భాజపా రాష్ట్ర కార్యవర్గంలో తోకల సినన్నకు చోటు

- పార్టీ మరింత బలోపేతం అవుతుంది
- శేఖర్ ముదిరాజ్ ఆశాభావం



**రాజేంద్రనగర్ మార్చి 31 డిడి 9 వార్త**

తెలంగాణ రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన మైలార్దేవ్పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్,రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన తోకల శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో స్థానం దక్కడం గర్వకారణమని అన్నారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో భాజపా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని, కార్యకర్తలను సమన్వయం చేస్తూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిద్దేందుకు కలిసి పనిచేద్దామని పేర్కొన్నారు.





# కబ్జా కోరల్లో చిక్కుకున్న ఎల్లమ్మ చెరువు

- ఎల్లమ్మ చెరువు రక్షణకు చర్యలు తీసుకోండి
- సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించండి
- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**రాజేంద్రనగర్ మార్చి 31 డిడి 9 వార్త**

నార్సింగి సర్కిల్ మణికొండ పరిధిలోని ఎల్లమ్మ చెరువు కొంత మేర కబ్జాదారుల కబంద హస్తాల్లో చిక్కుకుందని,కొంత మేర మురుగు నీటితో నిండి దుర్గంధం వెదజల్లుతుందని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలతో ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా మణికొండ నాయకులు ల్యాంకో హిల్స్ సమీపంలోని ఎల్లమ్మ చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులు చెరువు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. సహజసిద్ధమైన గొలుసు కట్టు విధానంలో దుర్గం చెరువు, మల్కం చెరువు,ఖాజాగూడా చెరువు,ఎల్లమ్మ చెరువు, బుల్కాపూర్ నాలా,పందెం వాగు,ఇబ్రాహీం బాగ్ ప్రాంతాల గుండా నీటి ప్రవాహం కొనసాగేదని తెలిపారు.అయితే ప్రస్తుతం ఈ సహజ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తిన్నదని పేర్కొన్నారు. సర్వే నంబర్ 215లో సుమారు 22 ఎకరాల 26 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాలు బిల్డర్ల ఆక్రమణలకు గురై క్రమంగా కుంచించుకుపోయిందని,ఏడు వ్యవసాయ బావులు కూడా కనుమరుగయ్యాయని వారు వాపోయారు.ప్రస్తుతం చెరువు మురుగు నీటితో నిండిపోయి, పారుదల వ్యవస్థ కూడా డ్రైనేజీగా మారిపోయిందని తెలిపారు.ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి చెరువుకు సంబంధించిన పూర్తి సర్వే నిర్వహించి,హద్దులు నిర్ణయించి,బఫర్ జోన్ భూములను రక్షించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.అలాగే చెరువును సుందరీకరణ చేసి ఆహ్లాదకర వాతావరణను కల్పించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్,భాను చందర్,మహమ్మద్ ఆరిఫ్, విజయలక్ష్మి,సుమనలిని,రాజేంద్రప్రసాద్,చెరుకూరి బాలాజీ,చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# మహంకాళి స్వామి మేయర్ ఐనందుకు 108 కొబ్బరికాయలతో మొక్కు

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 1:**

ఈరోజు స్థానిక పవర్ హౌస్ కాలనీ గడ్డమీద హనుమాన్ గుడిలో మహంకాళి స్వామి మేయర్ మేయర్ కావాలని

పొన్నం అంజయ్య గౌడ్ ఈరోజు 108 కొబ్బరికాయలతో మొక్కు తీర్చుకున్న పొన్నం అంజయ్య గౌడ్ ఎలక్షన్ కు ముందు మహంకాళి స్వామి మేయర్ అయితే హనుమాన్ గుడిలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటామని కోరిక కోరితే అనుకున్న కోరిక నెరవేరినందున మేయర్ మహంకాళి స్వామి చేతుల మీదుగా మొక్కు తీర్చుకున్నడు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాసరి సాంబ మూర్తి బండి రమేష్ గౌడ్, బెందే నాగభూషణం గౌడ్, ఐరెన్.యాదగిరిగౌడ్, ఐరెని ప్రవీణ్ గౌడ్, మ్యడా గోని రవిగౌడ్, కదిరె సురేష్ గౌడ్, రాజు గౌడ్,దిలీప్ గౌడ్,బుర్ర. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- రూ.29 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం
- చౌదరిగుడా గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మార్చి 31 డిడి 9 వార్త**

ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండలం చౌదరిగుడా గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. సిఆర్ఆర్ ఫండ్ కింద మంజూరైన రూ.29 లక్షల నిధులతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఆధునిక ప్రమాణాలతో నిర్మించిన ఈ సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..చౌదరిగుడా గ్రామంలో రూ.29 లక్షల సిఆర్ఆర్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించే వరకు తమ కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు.గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్మ్కాడ, చౌదరిగూడ గ్రామాల సర్పంచ్ లు గడ్డం శేఖర్ యాదవ్, లక్ష్మిలింగం,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై కీలక చర్చలు

**జనగామ మార్చి 31(డిడి 9వార్త ) బ్యూరో**

జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో RTA సభ్యుడు చిలువేరు అభి గౌడ్ రోడ్డు భద్రతకు సంబంధించిన పలు సమస్యలను ప్రస్తావించారు.పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద క్రాస్ లైన్లు చెరిగిపోవడం, నీడిగొండ బ్రిడ్జిపై పగుళ్లు ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. డివైడర్లపై పెరిగిన చెట్ల కారణంగా Uటర్న్ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. స్కూల్ బస్సులను ఎక్కడపడితే అక్కడ నిలపవద్దని,వ్యాపారులు రోడ్లపైకి సామాన్లు రాకుండా చూసుకోవాలని సూచించారు. హాస్పిటల్స్, హోటల్స్ వద్ద వాహనాలను రోడ్లపై కాకుండా పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని తెలిపారు. జనగామ-హన్మకొండ రహదారిపై కుంగిన మోరీని తక్షణమే పునర్నిర్మించాలని,జిల్లా వ్యాప్తంగా గుంతలను పూడ్చి నాణ్యమైన రహదారులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.





# మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక సాధికారతకు బాట

**భద్రాచలం, మార్చి 31 (డిడి9 వార్త)**

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజరు పి. జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహాలక్ష్మి పథకం విజయోత్సవ అభినందన సభ'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఈ పథకాన్ని అద్భుతంగా వినియోగించుకుంటున్నారని కొనియాడారు. ఇప్పటివరకు సుమారు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, దీనివల్ల మహిళలు దాదాపు రూ. 10 వేల కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని గణాంకాలతో వివరించారు. ఈ పొదుపు మొత్తాన్ని వారు తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం, ఆర్టీసీ బస్సులలో నిత్యం ప్రయాణించే ఆశాలత, మణి, బత్తుల పద్మ, సంధ్య, శిరీష అనే మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో ఏఎంఎఫ్ శ్రీనివాస్, సీఐ విజయశ్రీ, అల్లం నాగేశ్వరరావు, వీర వెంకన్న, ప్రసాద్‌తో పాటు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు పండ్లు, అన్నదానం చేసిన బి ఆర్ ఎస్, శ్రేణులు

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 1:**



రామగుండం నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక శారద నగర్ లో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖనిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను గారి చేతుల మీదగా నిరుపేదలకు, చిన్నారులకు భోజనం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగినది. అదే విధంగా ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్న హరీష్ రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఉన్నత స్థానం అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కమల్, చెరుకు రఘు, శ్రీనివాస్, ప్రశాంత్, తమ్మిమ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు పదివేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది...

- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్**
- **మహిళా సాధికారత & మహిళా ఎన్పవర్మెంట్ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న సర్కార్ రేవంత్ రెడ్డి సర్కార్... సర్పంచ్ & ఉప సర్పంచ్ లు**
- **మణుగూరు డిపో పరిధిలో సుమారు 500 కోట్ల రూపాయల లబ్ధి మహిళలకు చేకూరింది... డిపో మేనేజర్ శ్యాంసుందర్**

**మణుగూరు.మార్చి 31 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు డిపో పరిధిలో గల సురక్ష బస్టాండ్ ప్రాంగణంలో మంగళవారం నాడు మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పదివేల కోట్లు ప్రయాణ చార్జీలు ఆదా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ రాష్ట్ర మహిళలకు పదివేల కోట్ల రూపాయల ఆదా జరిగిందని అన్నారు.అలాగే సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవ రావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా



సాధికారికత మరియు మహిళా ఎన్పవర్మెంటుకు కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు.అనంతరం మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ.. మణుగూరు డిపో పరిధిలో మహిళలకు ఆర్టీసీ ప్రయాణం ద్వారా సుమారు 500 కోట్ల రూపాయల ఆదా జరిగిందని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని తమ యొక్క ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా..సమితి సింగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జా త్రిమూర్తులు, తూపుడి శ్రీనివాస్, వాసంశెట్టి వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, ఎస్.కె చాంద్ పాషా, పాల్గొన్నారు.

# రక్షక భటుల ముందే ప్రమాదకర బైక్ స్టంట్లు

- **నలుగురు యువకులు అరెస్ట్-పలు సెక్షన్లు కింద కేసు నమోదు**
- **రిమాండ్ తరలింపు**

**రాజేంద్రనగర్ మార్చి 31 డిడి 9 వార్త**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేలా ప్రమాదకర బైక్ స్టంట్లు నిర్వహించిన నలుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మార్చి 27న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఆరాంఘర్ రోడ్డు వద్ద పహారా



విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది ఒక యువకుడు హోండా డియో బైక్‌పై వీలింగ్ చేస్తూ ప్రమాదకరంగా స్టంట్లు చేస్తున్నట్లు గమనించారు. వెంటనే అతడిని ఆపేందుకు ప్రయత్నించగా,ఆ యువకుడు నిర్లక్ష్యంగా బైక్ నడుపుతూ పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు .ఈ ఘటనలో ప్రధాన నిందితుడికి సహకరించిన మరో ముగ్గురు యువకులను కూడా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరంతా కలిసి స్టంట్లు చేస్తూ వీడియోలు చిత్రీకరించి ప్రచారం చేయడానికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు.నిందితులపై పలు సెక్షన్ల 125,281,292తో పాటు మోటార్ వాహన చట్టం కింద కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని మార్చి 31న న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది. ప్రమాదకరంగా వాహనాలు నడపడం,వీలింగ్ వంటి స్టంట్లు చేయడం తీవ్ర నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి చర్యలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా, చట్టపరమైన కఠిన చర్యలకు దారితీస్తాయని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని వాహనదారులకు పోలీసులు సూచించారు.






# రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పాలకుర్తి మార్చి 31(డిడి 9 వార్త)**

రాయపర్తి మండల కేంద్రం లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.48,05,568 విలువైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాల లబ్ధి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వారు పేర్కొన్నారు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని, సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెరగడంలో కూడా ఈ పథకాలు సహాయపడుతున్నాయని ఎమ్మెల్యే గారు అన్నారు సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకతను పాటిస్తూ, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు

చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో



స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# మహాదేవ స్వామి ఆలయంలో హనుమాన్ మాల స్వాములకు బిక్ష కార్యక్రమం

**జనగామ మార్చి 31(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం లోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ఈ రోజు హనుమాన్ మాల స్వాములకు బిక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. మాజీ ఎంపీపీ, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వై కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చింతకింది వెంకటేష్, నారగోని నగేష్ సమన్వయంతో కార్యక్రమం సజావుగా కొనసాగింది.

ఈ సందర్భంగా గూడ కిరణ్, దుబ్బాక పరశురాములు, బండి కుమార్, నూనెముంతల యాకస్వామి, కోళ్ల శ్రీను, కందుల అనిల్, రాసమల్ల రాజు, బాలబోయిన శ్రీను, ఇమేడ్డిశెట్టి శివరాం, మోదుగు శ్రీను,ముప్పిడి సాంబ, కోళ్ల హరీష్, దుబ్బాక బన్నీ, నూనె రాజు తదితరులు బిక్షలో పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘాలు మరియు వివిధ విభాగల అధికారులతో జి ఏం, లలిత్ కుమార్ సమావేశం

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 1:**

రామగుండం ఏరియా 1 జియం కార్యలయం నందు గుర్తింపు సంఘం ప్రతినిధులతో మరియు ఆర్జీ. 1 వివిధ విభాగాల విభాగాల అధికారులతో ఆర్జీ.1 జియం లలిత్ కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగినది. దీనికి జియం,సానుకూలంగా స్పందించడము జరిగినది. ఈ సందర్భంగా జియం, తెలియజేస్తూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కారం జరిగినవని మరికొన్ని జరగవలసి ఉన్నదని అన్నింటికి సనుకాల వాతావరణంలో పరిష్కారం జరుగుతావని తెలిపారు. ఈ నెలలో జిడికె 11 ఇంక్లైన్ ఒక్కరోజులో రికార్డు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగినదని ఇక్కడ త్వరలోనే 3వ కంటిన్యుస్ మైనర్ యంత్రం రాబోవుచున్నదని తెలిపారు. మరియు సి.యస్.పి అత్యధిక రికార్డు రేక్స్ సరఫరా చేయడం జరిగినదని తెలిపారు. వారికి అభినందనలు తెలిపారు. ఇదే స్పూర్తితో ముందుకుపోవడానికి అందరు సహకరించాలని తెలిపారు.

మార్చి 2026 స్టక్చర్ కమిటీ డిమాండ్లు

1) సింగరేణి ఆర్జీ1 ఏరియాలోని గనులలో బిట్లు మరియు డ్రిల్ రాడ్స్ కొరత ఉన్నది (కోల్ మరియు స్టోన్) నాలుగు ఫిట్లు గల డ్రిల్ రాడ్స్ మరియు నట్ బోల్ట్స్ నాణ్యమైనవి సరఫరా చేయాలి.

2). జిడీకే 1 ఇంక్లైన్ లో మ్యాన్ రైడింగ్ సిస్టం ను సర్ఫేస్ నుండి ఏర్పాటు చేయగలరు. అదేవిధంగా వన్ ఇంక్లైన్ లో కార్మికులకు కన్వేయర్ ఆపరేటర్ ప్రమోషన్ లు ఇవ్వాలి.

3). అండర్ గ్రౌండ్ మైనలలో ఎల్ హెచ్ డీ మరియు ఎస్ డి ఎల్ యంత్రాలను కొత్తవి ఏర్పాటు చేయాలి.

4). ఆర్జీ1 జిఎం ఆఫీస్ నందు దుర్గామాత ఆలయాన్ని నిర్మించాలి.

5). జిడికే 11వ ఇంక్లైన్ లో మూడో మ్యాన్ రైడింగ్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలి.

6). ఏరియా వర్క్ షాప్ లో అంతర్గత రోడ్లు మరియు షెడ్లకు రేకులు మార్చాలి.

7). కాంట్రాక్ట్ కార్మికులకు మరియు ఓసపి 5 లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేసవి కాలంలో ఎండల తీవ్రత దృష్ట్యా పని వేళలను మార్చాలి.

8). ఓసిపి 5 లో కొత్త డంపర్లను ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరి రంగు శ్రీను, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, యల్ రమేష్, ఎఐటియుసి నాయకులు మదమ మహేష్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు, విజయ లక్ష్మి, మల్లిఖార్జున్ మరియు అధికారులు, రామ మోహనరావు, ఫైడిశ్వార్,వరప్రసాద్, నారాయణ మూర్తి, డివై పి.యం వేణు, సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్ , హన్మంత రావు, వీరారెడ్డి పాల్గొన్నారు.

# క్రైస్తవుల భావాలను దెబ్బతీసే చర్యలు సరికాదు

- ఉన్నఫలంగా ప్రహరీ గోడ నిర్మించడం పై
- కార్తిక్ రెడ్డి ఆగ్రహం



**రాజేంద్రనగర్,మార్చి 31 డిడి 9 వార్త**

క్రైస్తవ సోదరులు గ్రామస్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అధికారులు తీసుకున్న చర్యలు పూర్తిగా అనుచితమని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ళ కార్తిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ బుద్వేల్ జిహెచ్ఎంసి కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని స్థానిక క్రైస్తవులు ఎన్నో ఏళ్లుగా ప్రార్థనలు,ధార్మిక కార్యక్రమాల కోసం వినియోగిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరం క్రిస్మస్,గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ వంటి పర్వదినాల సందర్భంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు.అంతేకాకుండా గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు పిండప్రధాన కార్యక్రమాలు కూడా అదే ప్రదేశంలో నిర్వహించడం సంప్రదాయంగా వస్తోందని వివరించారు.ఇలాంటి చారిత్రక,ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న ప్రదేశంలో అకస్మాత్తుగా అధికారులు ప్రహరీ గోడ నిర్మించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ చర్య వల్ల గ్రామస్థులు క్రైస్తవ సమాజం భావోద్వేగంగా బాధపడుతోందని తెలిపారు.

క్రైస్తవుల ధార్మిక స్వేచ్ఛను గౌరవిస్తూ,ఆ ప్రదేశంలో మునుపటిలాగే ప్రార్థనలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేలా అనుమతులు ఇవ్వాలని కార్తిక్ రెడ్డి డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ప్రజల సంప్రదాయాలు, విశ్వాసాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇటువంటి నిర్ణయాలు తీసుకునే ముందు స్థానికులతో చర్చించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గిరిజనుల వైద్యంపై ఐటీడీఏ నిర్లక్ష్యం..?!!

- నిలిచిపోయిన అత్యవసర 108 బైక్ సేవలు
- మూలన పడ్డ అంబులెన్స్ బైకులు
- విషజ్వరాలతో విలవిలలాడుతున్న గిరిజనులు
- వైద్యం అందక ప్రమాదంలో ప్రాణాలు
- ఏడాది కాలంగా నిలిచిన సేవలు
- నిధులున్నా...సేవలు సున్న
- 13 మండలాలపై తీవ్ర ప్రభావం
- గ్రామాలకు చేరని అత్యవసర వైద్యం
- ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యాలు
- జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్
- తక్షణమే సేవలు పునఃప్రారంభించాలి

**ఏటూరునాగారం క్రైమ్ , మార్చి 31 ,(డీడీ9 వార్త):**

మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన 108 బైక్ అంబులెన్స్‌లు ప్రస్తుతం పనికిరాక మూలకు పడిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడాల్సిన ఈ సేవలు గత ఏడాది కాలంగా నిలిచిపోవడంతో గిరిజనులు విషజ్వరాలు వంటి వ్యాధులతో విలవిలలాడుతున్నారు. వైద్యం అందక ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈ బైక్ అంబులెన్స్‌లను నిర్వహించేందుకు ప్రభుత్వం ద్వారా నిధులు, సిబ్బందికి జీతభత్యాలు కూడా అందుతున్నప్పటికీ, వాహనాలు మాత్రం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణాల్లోనే నిలిపివేయబడ్డాయి.

**నిర్లక్ష్యం కారణమా..?**
**లేక నిధుల కొరతా..?**

ఈ వాహనాలు ఎందుకు నిలిచిపోయాయన్న విషయంపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. మెంటెనెన్స్ లోపమా? లేక సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా ప్రారంభించిన ఈ పథకం పూర్తిగా నిలిచిపోవడం ప్రభుత్వ లక్ష్యాలను నిర్లక్ష్యం చేసినట్టేనని స్థానికులు ఆరోపిస్తున్నారు.

13 మండలాలపై ప్రభావం

ఐటీడీఏ పరిధిలోని 13 మండలాల్లో ఈ సేవలు నిలిచిపోవడంతో అనేక గ్రామాలు వైద్య సదుపాయాల నుండి దూరమయ్యాయి. అత్యవసర సమయంలో ఆసుపత్రులకు చేరుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**జిల్లా కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి**

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ఈ బైక్ అంబులెన్స్‌లను మళ్లీ రోడ్డు మీదకు తీసుకురావాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణాలను కాపాడే సేవలు ఇలా మూలకు పడిపోవడం బాధాకరమని, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఘనంగా నిర్వహించిన శ్రీమతి లలిత కుమారి గారి పదవీ విరమణ కార్యక్రమం..

- ప్రభుత్వ ఐ టి ఐ సూపరింటెండెంట్ గా 40 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం..
- ఉద్యోగ బాధ్యలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో సేవలందించిన స్నేహశీలి..

**మణుగూరు.మార్చి 31 (డి డి 9వార్త)**

శ్రీమతి ఠాకూర్ లలితకుమారి (సూపరింటెండెంట్ గవర్నమెంట్ ఐటిఐ వరంగల్) గారి పదవీ విరమణ కార్యక్రమం శ్రీ ఎం. చందర్ గారి అధ్యక్షతన మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రవీందర్ గారు, రిటైర్డ్ రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ ఎల్లయ్య గార్లతో పాటు ఐటిఐ మరియు ఎంప్లాయిమెంట్ కార్యాలయాల అధికారులు మరియు సిబ్బంది అధిక సంఖ్యలో హాజరై వారి నిస్వార్ధ సేవలను కొనియాడుతూ శాలువలు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ సర్వీస్ కాలంలో ఉద్యోగ బాధ్యతలతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలలో సేవలందించి ప్రజల మన్ననలను పొందారని ప్రశంశించారు,

ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మిత్రులు పిట్టల కమలాకర్, పిట్టల రాజేంద్ర ప్రసాద్, ఆశోక్,అనుముల రమేష్ లతో పాటు శ్రీ ఎన్. సమ్మయ్య డిప్యూటీ జైలర్ లు వారి కుటుంబాలతో సహా హాజరై శ్రీమతి ఠాకూర్ లలితకుమారి మరియు శ్రీ చిర్రా. రాధాకృష్ణ గార్ల ను సన్మానించారు.అకుంఠిత దీక్ష తో 40 సంవత్సరాల సుదీర్ఘ సర్వీస్ పూర్తి చేసుకొని ఈ రోజు ఎట్టి రిమార్కు లేకుండా రిటైర్ అవ్వడం వారి నిజాయితీకి అద్దం పడుతుందని నొక్కి వక్కాణించారు.

## సివిల్ (క్వాలిటీ )విధులు నిర్వహించి పదవి విరమణ

# ఉద్యోగిని సన్మానించిన జి యం, లలిత్ కుమార్

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 1:**

పొందిన రామగుండం ఏరియా.1 జియం కార్యలయం సివిల్ (క్వాలిటి) నందు 33 సంవత్సరముల విధులు నిర్వహించి ఈ రోజు పదవి విరమణ పొందుతున్న ఆడెపు తిరుపతి , జనరల్ అసిస్టెంట్,ని రామగుండం ఏరియా 1 జియం కార్యలయ సమావేశాహాల నందు వారికి ఆర్జీ. 1 జియం లలిత్ కుమార్ పూలమాలలు మరియు శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు



చేసిన పనులను కొనియాడారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ వారు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వారికి సన్నిహితులు, కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం చంద్రశేఖర్, డిజియం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర రవీందర్ రెడ్డి, ఎఐటియుసి జియం ఆఫీస్ ప్రతినిది రాజు, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, మోహన్ రావు, వేణు, ఫిరోజ్ ఖాన్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి

# సందర్భంగా భారీ బహిరంగ సభ

**మంగపేట. మార్చి 31డీడీ 9 వార్త**

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఏప్రిల్ 14న భారీ బహిరంగ సభతో పాటు రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కమిటీ అధ్యక్షులు కుంజా సూర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య భాయ్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలవడానికి కారణం భారత రాజ్యాంగమని తెలిపారు. మన దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ 14, 15, 16 తేదీలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్



పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఈ క్రీడలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పరికి శ్రీనివాస్, ఎం పెల్లి శంకర్, పరికి వేణుగోపాల్, చిలువేరు అన్నమయ్య, యలం జగన్, చేను రఘు, పడిందల సతీష్, దేపాక సతీష్, ఎంపెల్లి రాజు, దేపాక శ్రీరామ్, మామిడి రాంబాబు, దేపాక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ధారణ చూసి తట్టుకోలేకనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఆరోపణలు...

- **ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా...**
- **అసెంబ్లీ లో తప్పడు వ్యాఖ్యలు చేస్తున్న నాయకులను ఖండించిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నంశెట్టి నాగేంద్ర...**



**అశ్వరావుపేట:మార్చి 31(డిడి 9 వార్త)**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పెరుగుతున్న ప్రజాదారణ చూసి తట్టుకోలేకనే బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నారాయణపురం గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నంశెట్టి నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. అసెంబ్లీ లో తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని బిఆర్ఎస్ శాసనసభ్యుడు హరీష్ రావు పై విమర్శలు చేశారు . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజా ధారణ చూసి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాల్లో రాకముందే వ్యాపార రంగంలో విజయవంతంగా ఎదగి సంపాదించిన సంపదను ప్రజల సేవకై వినియోగించేందుకు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉపయోగించుకొని కొందరు అక్రమంగా అసలు కూడా పెట్టుకున్నారని ఆరోపించారు. మైనింగ్ రంగంలో అక్రమాలు జరుగుతున్నాయి అన్న విషయంపై కూడా విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీలో అలాంటి వ్యవహారాలకు చోటు లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చిన్నంశెట్టి నాగేంద్ర కుమార్ విమర్శించారు.





## రసాబసాగా సాగిన మేజర్ గ్రామపంచాయతీ మార్కెట్ ఆసీలు వేలంపాట...

- **నిర్ణీత ధర రాకపోవడంతో వేలంపాట వాయిదా వేసిన అధికారులు...**

**మార్చ్ 31 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం మేజర్ గ్రామపంచాయతీ202627 కి గాను మార్కెట్ ఆశీలు వేలంపాట మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు వెంకటాపురం మండల పంచాయతీ అధికారి జమ్మీలాల్ మరియు, గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ సరిఫుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అయితే వేలం పాట మొదలవడానికి ముందే పాట పాడడానికి వచ్చిన పాటదారులు, అధికారుల మధ్యన పన్ను వసూలు చేసే ధరలపై, ఏ ఏ వాహనాలకి ఎంత పన్ను వసూలు చేయాలి, చేయవద్దు అనే అంశంపై కొంత గందరగోళం ఏర్పడింది. ఇదే సందర్భంలో ఆటో యూనియన్ సంబంధించిన నాయకులు, ఆటో డ్రైవర్లు తమ తమ చిన్న ఆటో ద్వారా తరలించే సామాన్లకు పన్ను వసూలు చేస్తున్నారని, ఈ విధంగా చేయడం ద్వారా తమ ఎంతో నష్టపోతున్నామని, ఈ పన్ను నుండి చిన్న ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని అధికారులను కోరారు. మొత్తానికి ఆలస్యంగా ప్రారంభమైన మార్కెట్ ఆసిల్ పాట పోయిన సంవత్సరం కన్నా చాలా తక్కువకి పాటదారులు పాడడంతో ప్రభుత్వం నిర్ణయించిన ధర రాలేదు అని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ప్రస్తుతం పాటను వాయిదా వేయడం జరిగిందని గ్రామపంచాయతీ సెక్రటరీ కార్తీక్ తెలిపారు. తదుపరి వేలంపాట ఎప్పుడు అనేది త్వరలోనే తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పాటదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు నిర్వాహకులతో మంగపేట పోలీస్ స్టేషన్ లో సమావేశం

**మంగపేట మార్చి 31డీడీ 9 వార్త**

బంక్ నిర్వాహకులు నిబంధనలు కచ్చితంగా పాటించాలి. వినియోగదారులకు నిబంధనల ప్రకారం సేవలు అందించాలి. పెట్రోల్ బంక్ పరిసరాలు పూర్తిగా కవర్ అయ్యోవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. మైనర్లకు బంకులలో పెట్రోల్ ఫిల్లింగ్ చేయకూడదు. ఒకవేళ నిబంధన విరుద్ధంగా ఫిల్లింగ్ చేస్తే చర్యలు ఉంటాయి వెహికల్స్ లో మాత్రమే పెట్రోల్ డీజిల్ ఫిల్లింగ్ చేయాలి. బాటిల్స్, డ్రంబులు, ట్యాంకర్లలో ఫిల్లింగ్ చేయకూడదు. పెట్రోల్ బంకుల ముందు లారీ మరియు ఇతర వాహనాలను పార్కింగ్ చేయకూడదు, పెట్రోల్ బంకుల ముందు వాహనాలు పార్కింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి వాహనాల నిలిపినిలిపితే, బంక్ యాజమాన్యంతో పాటు వాహనదారులపై కేసులు నమోదు చేయబడతాయి పెట్రోల్ బంక్ నిర్వాహకులు వినియోగదారులకు తాగునీరు సౌకర్యం, ఎయిర్ సౌకర్యం తో పాటు టాయిలెట్స్ వినియోగదారులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలి. పెట్రోల్ బంక్ యజమానులు వాహనదారులకు నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి బంకులు నిర్వహించుకోవాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.






## ఖైదీలు సన్మార్గంలో నడవాలి

**మార్చ్ 31నిజామాబాద్ జిల్లా (డీడీ 9వార్త) :**

జిల్లా కారాగారంలోని ఖైదీలు క్రమశిక్షణతో మెలగాలని, విడుదలయ్యాక సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జీవిఎన్ భారత లక్ష్మీ పేర్కొన్నారు. మంగళవారం ఆమె జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీ.సాయి సుధతో కలిసి నిజామాబాద్ జిల్లా జైలును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీల ఆరోగ్య స్థితిగతులను, జైలులో వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సాయాన్ని వినియోగించుకోవాలి రెండు, మూడు నెలలుగా జైలులో ఉండి, ఆర్థిక స్తోమత లేక బెయిల్ దరఖాస్తు చేసుకోలేని ఖైదీల వివరాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. సొంతంగా న్యాయవాదులను నియమించుకోలేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందుతుందని స్పష్టం చేశారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపితే లైసెన్సులు రద్దు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రిమాండ్‌కు వచ్చిన ఖైదీలతో న్యాయమూర్తి ప్రత్యేకంగా మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. "మళ్లీ ఇలాంటి తప్పులు పునరావృతమైతే డ్రైవింగ్ లైసెన్సులతో పాటు వాహన రిజిస్ట్రేషన్ (ఆర్సీ)లను కూడా రద్దు చేయిస్తాం" అని గట్టిగా మందలించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి (సీనియర్ సివిల్ జడ్జ్), జైలు ఇన్చార్జి సూపరింటెండెంట్ (డిఎస్పీ) పి.అశోక్ కుమార్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే బీఆర్ఎస్ నైజం

- **హరీష్ రావు నోట ప్రతి రోజు అబద్దాలే.**
- **అసెంబ్లీలో హరీష్ రావు, కేటీఆర్ లకే ఎక్కువ సమయం.**
- **ప్రతి ఎన్నికల్లో ఓటమితో నైనా జ్ఞానోదయంకానీ బీఆర్ఎస్ నాయకత్వం.**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లిశాసనసభ్యులు విజయ రమణారావు.**



**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 1:**

తెలంగాణ అసెంబ్లీ సి ఎల్ పి, మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ...కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రజలు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నా బీఆర్ఎస్ కు మాత్రం జ్ఞానోదయం జరగడంలేదని విమర్శించారు. అసెంబ్లీలో తాము గొంతు నొక్కితే అసెంబ్లీ రికార్డుల ప్రకారం 4 గంటల16 నిమిషాలు ఎలా మాట్లాడారని విజయ రమణారావు హరీష్ రావును ప్రశ్నించారు. హరీష్‌రావు నిజాయితీ ఏమిటో ఈ లెక్కలే చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం అబద్దాలాడడంలోనూ దిగజారిపోయారని ఆయన వాక్యాన్నించారు. అబద్ధాలు ఆడితేనే బతికేస్తాయికి హరీష్ రావు చేరారని అన్నారు. అసెంబ్లీలో కేటీఆర్ 1 గంట 44 నిమిషాలు మాట్లాడారని వివరించారు. కేటీఆర్, హరీష్ రావులు ఇద్దరు కలిసి దాదాపు 6:00 గంటలు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ శాసనసభ్యులు, మంత్రులు, సీఎం కంటే మూడు గంటలు వీరే ఎక్కువగా మాట్లాడినట్టు అసెంబ్లీ రికార్డులే తెలుపుతున్నాయని విజయ రమణారావు వెల్లడించారు. అయినప్పటికీ తమ గొంతు నొక్కారని బీఆర్ఎస్ నేతలు పేర్కొనడం వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నట్టు చెప్పారు. అసెంబ్లీని గాంధీభవన్ గా మార్చారని అనడం నీతి బాహ్యమని విజయ రమణారావు మండిపడ్డారు. ప్రతిపక్షాలకే మూడు గంటలు ఎక్కువగా మాట్లాడే అవకాశం కల్పించడం రాష్ట్ర ప్రయోజనాల కోసమా.. లేక గాంధీభవన్ గా మార్చినట్టా.. ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. రోజు రాత్రి 10 నుండి అర్ధ రాత్రి వరకు కూడా అసెంబ్లీ నడిచిన రోజులు ఉన్నాయని అన్నారు. ఇలా ప్రజా సమస్యల కోసం అసెంబ్లీని నడిపితే దిశా దశ లేని రీతిలో నడిపారని అనడం కేవలం ప్రభుత్వంపై బురద జల్లడమే అని పేర్కొన్నారు. అన్ని పద్దుల మీద సమగ్ర చర్చ జరిగిందని, అన్ని పద్దులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం చివరలో వాకౌట్ చేసి వెళ్లిపోవడం ఆ పార్టీ ద్వంద వైఖరిని తెలియజేస్తుందని చెప్పారు. గత 10 ఏళ్లలో అసెంబ్లీలో కెసిఆర్, కెటిఆర్ చేసిన ప్రసంగాలు కూడా ఎథిక్స్ కమిటీకి పంపాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఘోర ఓటమి చెందినప్పటికీ ఆ పార్టీకి జ్ఞానోదయం జరగడం లేదన్నారు. సిట్టింగ్ జడ్జి లేదా హౌస్ కమిటీతో మైనింగ్ అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేయడంలో అర్థం లేదన్నారు. ముఖ్యమంత్రి సిబి సిఐడితో విచారణ జరిపిస్తామని ప్రకటించినప్పటికీ ఎందుకు అంగీకరించడం లేదని విజయ రమణారావు ప్రశ్నించారు. కవిత జైలులో ఉన్నప్పుడు బిజెపి నేతల కాళ్లు పట్టుకోవడానికి ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన కేటీఆర్, హరీష్ రావులు ఈరోజు రాష్ట్రాన్ని 10 ఏళ్లపాటు దోచుకున్న ఆస్తుల పంపకంలో తేడాలు రావడంతో కొట్లాడుకుంటున్నారని చెప్పారు. వీరి ధ్యాసంతా అక్రమార్జన కోసమే కానీ ప్రజల కోసం కాదని, ప్రజా ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం అంతా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల కోసమే అసెంబ్లీని కుదించారని విమర్శించడం సబబు కాదన్నారు, గతంలో టిఆర్ఎస్ కంటే ఎక్కువగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాని దేనిని ఆయన స్పష్టం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వకుండా అనగదొక్కారని అన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత బట్టి విక్రమార్కకు ఆ హోదా దక్కకుండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి దళితుడిని ప్రతిపక్ష నాయకుడుగా ఉండకుండా చేశారని, ఈరోజు అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందుకే అసెంబ్లీ సమావేశాలను రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వ విప్ విమర్శించారు. రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.